113088901

విద్యార్థులారా!

శరీర మనస్సు ఆత్మల యొక్క కలయికే మానవత్వము. ఇవియే మానవుని యొక్క స్వభావమును తీర్చిదిద్దునది. తీర్చిదిద్దుటయే కాక మానవుని స్వభావమును నిర్ణయించి అతనిని ఉన్నతస్థాయికి గొనిపోవునది కూడను యీమూడే. కర్మలు ఆచరించునది దేహము. తెలుసుకొనునది మనస్సు. వున్నది ఆత్మ. ఈ ఆత్మయే మానవునియందున్న దైవత్వము. చేయుట, తెలుసుకొనుట, వుండుట అని త్రిశక్తుల యొక్క అభివ్యక్తమే మానవత్వము. ఇదియే మానవుని పరిపూర్ణ మానవునిగా రూపొందింప చేయుచున్నది. దీనినే ఆధ్యాత్మిక పరిభాషయందు క్రియాశక్తి, ఇచ్ఛాశక్తి, జ్ఞానశక్తి అని పిలువబడుతూ వచ్చింది. ఇచ్ఛాశక్తియే లేకుండిన క్రియాశక్తి సంభవించదు. జ్ఞానశక్తియే లేకుండిన యిచ్ఛాశక్తి రూపొందదు. ఏ తావాలో క్రియాశక్తి, యిచ్ఛాశక్తి, జ్ఞానశక్తి ఒకదానినొకటి ఆశ్రయించి అన్యోన్య ఆశ్రయములై అభివృద్ధి గావించుచున్నవి. ఇవి అవినాభావ సంబంధము, అన్యోన్య ఆశ్రయము. ఈ క్రియాశక్తి యిచ్ఛాశక్తి జ్ఞానశక్తి మూడింటిలో యే ఒకటి లోపించినా దాని యొక్క పరిపూర్ణతను మానవుడు అందుకోలేడు.

మనము ప్రపంచములో అనేక పదములు వుపయోగపెడుతున్నాము. ప్రతి వాక్యమునకు గ్రామరు లోపల కర్త కర్మ క్రియ అని మూడు చేరి వుంటున్నాయి. ఒక చిన్న ఉదాహరణము. రాములు కుక్కను కొట్టెను. ఈ మూడింటి ఏకత్వము చేతనే వాక్యము పరిపూర్ణమవుతుంది. అట్లు కాక రాములు కొట్టెను అంటే దేనిని అనే ప్రశ్న వస్తుంది. అట్లు కాక రాములు కుక్కను అంటే ఏమి చేసినాడు అనే ప్రశ్న వస్తుంది. అట్లు కాకుండా రాములు అంటే ఏమి చేశాడని ప్రశ్న వస్తుంది. ఒకదానికొకటి సంబంధము లేకుండా వుంటుంది. కొట్టెను కుక్కను అంటే ఎవరు అని ప్రశ్న వస్తుంది. ఏ పదము యిందులో లోపించినప్పటికి వాక్యము పూర్తి కాదు. కనుక కర్త కర్మ క్రియ యీ మూడు వుండే తీరాలి. కనుక ప్రతి మానవునియందు యీ క్రియాశక్తి, యిచ్ఛాశక్తి, జ్ఞానశక్తి లేకుండిన మానవత్వము పరిపూర్ణము కానేరదు. ఇచ్ఛాశక్తి అనేది వజ్ర శరీరము వంటిది. ఇచ్ఛాశక్తి వల్లనే జ్ఞానశక్తి, క్రియాశక్తి, మేధాశక్తి, వాక్‌శక్తి సంకల్పశక్తి సర్వశక్తులు యిచ్ఛాశక్తి నుండి యే ఆవిర్భవించుచున్నవి. అయితే యీ మనస్సు వజ్రసంకల్పములతో కూడినది. మనిషి మరణించినప్పటికిని సంకల్పము మాత్రము మరణించదు. ఇది చిరంజీవి స్వరూపమును ధరించి వుంటుంది. ఇట్టి మనస్సుకు ఆధ్యాత్మికములో అత్యంత వున్నత స్థానము నందించారు.

ఐతే మనస్సును సైన్సువారు యింకొక రీతిగా పోల్చుకుంటూ వచ్చారు. కెమికల్ అండ్ బైలాజికల్ కాంపోజిషన్ అని దీనిని వుపయోగపెడుతూ వుంటారు.

11308 8902

ఐతేయిది సరియైనదికాదు. కెమికల్ అండ్ బైలాజికల్ కాంబినేషన్ బాడీ కాని మైండ్ కాదు. ఇప్పుడు బాడీని మనము విచారణ చేద్దాము. ఈ బాడీలోపల యేమి కెమికల్స్ చేరివుంటున్నాయి. ఇందులో రెండు యించీల ప్రమాణముగల నాలుగు nails యినుము వుంటున్నది. ఆరు పెనిసిల్స్‌లోని లెడ్ వుంటున్నది. ఐదు లక్స సోపులు చేరివుంటున్నది. ఒకబకెట్ వాటర్. యింక 900 match sticksలోవున్న మందు పాస్ఫర్, సల్ఫర్ కూడా వుంటుండాది. ఈ పదార్థముల చేరిక చేత యీదేహము ఏర్పడుతున్నది. కనుక కెమికల్ అండ్ బైలాజికల్ కాంబినేషన్ స్వరూపము దేహముగాని మనస్సుగాదు. ఈ బైలాజికల్ కాంపొనెంట్సు ఎలావుంటున్నాయి యీదేహములో. ఇప్పుడు మన శరీరములో బోన్ తీసుకోండి. యీ బోన్ లోపల సున్నం వుంటున్నది. ఇది కేవలము కెమికల్ మాత్రమే కాదు. దీనిలో రసస్వరూపము చేరివుంటున్నది. ఆ ఎముకలో యీ రసమయమైన శక్తి లేకపోతే కుక్కలు దీనికోసం ఎందుకు పోట్లాడుతాయి. కనుక దీంట్లో ఒకవిధమైన రసమయమైన శక్తి వుంటుండాది. అంతేకాదు కెమికల్ అనుకుంటే యిది పెరగటానికి వీలుకాదు. కనుక దీనిలోపల బైలాజికల్ సెల్సు కూడా వుంటున్నాయి. ఈ బైలాజికల్ సెల్సు వుండటంవలన ఎముకలు పెరుగుతూ వుంటున్నాయి. ఇక్కడ జీవశక్తి కూడా వుంటున్నది. కనుక యీ కెమికల్ అండ్ బైలాజికల్ చేరిక అని. యీ కాంబినేషన్ మైండ్‌కు తీసుకోటం చాలా పొరపాటు. ఇంతేకాకుండా ఫిజిక్సులోపల యింకా కొన్నికొన్ని పదములు వుపయోగపెడుతూవుంటారు. ఫిజిక్సులో యీ విచారణ knowledge of matter అంటారు. ఐతే knowledge of matter అనిచెప్పటంలో సంకుచితముగా వుంటుంది. Matter ఒక physics మాత్రమే చెందినది. knowledge of nature అంటే బాగుంటుంది. ఎందుకంటె యిందులో Physics, Chemistry Bio science అంతా చేరి వుంటున్నది. మానవుడు స్వార్థము, స్వప్రయోజనము నిమిత్తమై యీ ఏకత్వముగావున్న వ్యక్తులను భిన్నముగా మార్చుకుంటూ వస్తున్నాడు. ఒకడు Chemistry professor అంటారు. ఇంకొకరు Bioscience Professor అంటారు. ఇంకొరు physics professor అంటారు. ఐతే Physics professorకు ఎక్కువ రసాయన శాస్త్రము తెలియదు. యీ Chemistry professorకు Bio science పూర్తి తెలియదు. Science అనగా అన్నింటియొక్క ఏకత్వము. దీనిని divide చేయటంచేత nature లేకుండా subject మాత్రమే తేలుతున్నది. ఈనాడు ఆధ్యాత్మికముగా యేమికావాలంటే అన్నింటి ఏకత్వము అత్యవసరము. ఈ దేశము చిన్నచిన్న అభిమానములు అభివృద్ధిగావించుకోటంచేతనే అన్నింటియందు ద్వేషము, అసూయా, దుర్భావములు అభివృద్ధిపొందుతూ వస్తున్నాయి. అన్నిదేశముల ఐక్యతను మనము ఆశించాలి. అప్పుడే దేశము బాగుపడుతుంది. శాంతి భద్రతలు అందుకోగలుగుతుంది. ఇప్పుడు చూడండి శరీరమును డాక్టర్లు అనేకరకములుగా ముక్కలు చేస్తున్నారు. కారణం ఏమిటి? తమ జీవనోపాధి నిమిత్తమై ధనమును ఆర్జించాలని వుద్దేశ్యములో bones specialisation అని ఒకరు, ENT అనియింకొకరు

ఇంకొకరు కేవలం heart మాత్రమే ప్రత్యేకముగా తీసుకుంటారు. ఈ డాక్టర్లు బోన్సు తీసుకుపోతే, ఆ డాక్టరు హార్ట్ తీసుకుపోతే, యీ డాక్టరు ముక్కు చెవులు తీసుకుపోతే మిగిలేది యేమిటున్నది. దేహమునకు సంబంధించిన సర్వవిషయములు గుర్తించాలి డాక్టరు అనేవాడు. అప్పుడే యీ శరీర పరిస్థితి చక్కగా గుర్తించటానికి వీలవుతుంది. దీనికి కారణమేమనగా స్వార్థము. స్వార్థము. తన యొక్క జీవనోపాధి నిమిత్తమై యీ జీవితమును కొన్ని విభాగములు చేస్తున్నారు. కనుక యీ విధముగా జరగలువము యే మార్గమునందుగాని, సైన్సునందుగాని, ఆధ్యాత్మికమునందుగాని మనము విభాగము చేయరాదు.

ఇప్పుడు సైన్సు విషయముగా మనము తీసుకున్నప్పుడు హైడ్రోజను, ఆక్సిజన్, నైట్రోజన్, కార్బన్ యీ నాలుగు ప్రతి శరీరమునందు వుంటున్నాయి. హైడ్రోజను నుండి కార్బన్ పుడుతూ వుండాది. ఈ కార్బన్ క్రమక్రమేణా వుష్ణస్థితిని పురస్కరించుకొని ఇందులో నుండి oil ప్రారంభమవుతున్నది. అది క్రూడ్ ఆయిల్ అంటారు. ఈ క్రూడ్ ఆయిల్ పరిశుద్ధము చేసేటప్పటికి అది కిరసనాయిలుగా మారిపోతుంది. ఈ కిరసనాయిలు ఇంకా ప్యూరిఫై చేసేటప్పటికి పెట్రోలుగా మారిపోతున్నది. పెట్రోలు ఇంకా ప్యూరిఫై చేస్తే వైట్ పెట్రోలుగా మారిపోతుండాది. ఈ విధమైనవి సృష్టించబడిన తరువాత ఒక గాస్ కూడ బయలుదేరుతున్నది. ఈ గ్యాస్‌లో అనేక రకములైన గ్యాసులు వుంటున్నాయి. ఇందులో టియర్ గ్యాస్, పాయిజనస్ గ్యాస్, లాఫింగ్ గ్యాస్, క్లోరోఫారమ్ గ్యాస్ అని వుంటున్నాయి. ఈ గ్యాస వల్ల కొంతమంది నవ్వుతారు. కొంతమంది కండ్లలో నీరు కారుతుంది. కొంతమంది మత్తులో పడిపోతారు. కొంతమందికి పాయిజన్‌గా వస్తుంది. ఇవన్నీ ఎక్కడనుండి వస్తున్నాయి. ఈ అన్నింటికి ఆధారము ఏమిటి? హైడ్రోజను. ఈ హైడ్రోజను చాలా శక్తివంతమైనది. ఇది సైన్సురీతిగా మనము తీసుకుంటే సూర్యుని నుండి ప్రారంభమై వస్తున్నది. సూర్యుడు తొమ్మిది కోట్ల ఏనభై లక్షల మైళ్లలో వుంటున్నాడు. అక్కడనుండి యీ హైడ్రోజను వచ్చేటప్పటికి ఏ కించిత్ భాగమో వచ్చిచేరుతున్నది. మధ్యలో చాలా వేస్టు అయిపోతున్నది. ఈ వచ్చిన యీ కించిత్ శక్తి కూడను యీ జగత్తులోపల గాలిని, నీటిని, నిప్పును, శబ్దమును అన్నింటిని యిదే ఆవిర్భవింప చేస్తూ వున్నది. ఈ హైడ్రోజనులో వుండే అణువుల ప్రతిబింబమే క్రమక్రమేణా సముద్రములోని జలమును ఆవిరిగా తీసుకొని పోతున్నది. తిరిగి వర్షముగా తిరిగి క్రిందికి పంపుతున్నది. మొక్కలను అభివృద్ధిగావించునది హైడ్రోజను. మనకు అవసరమయ్యే కూరగాయలు పండించేది హైడ్రోజనే. మానవుని యందు ప్రోటీనులు ఇవన్నీ హైడ్రోజను ఫలితమే. ప్రతి ఒక్కటి కూడను దీని ప్రభావము చేతనే మనము అందుకోకలుగుతున్నాము. కొంతకాలమునకు పూర్వము కొన్ని అడవులంతా భూమిలో నిల్చిపోయాయి (కప్పబడిపోయాయి). ఇందులో కాలక్రమేణా ఉష్ణగతిని పురస్కరించుకొని అది కార్బన్‌గా తయారౌవచ్చింది. కార్బన్ డయాక్సైడ్ అని, కార్బన్ మోనాక్సైడ్ అని వున్నాయి. ఇతే కార్బన్‌డయాక్సైడ్

113088904

కంటె కార్బన్ మెనాక్సైడ్ పవర్‌ఫుల్. ఇందులో కొన్నిరకములైన శక్తులు అధికముగా జేరి చాలా ప్రమాదమును కలిగిస్తూవుంటాయి. దేనికైనా ఒక లిమిట్ వుంటుండాలి. దీనినే వేదాంత పరిభాషయందు నశ్రేయో నియమం వినా. అన్నారు. హైడ్రోజను నుండి వచ్చేశక్తిని సద్వినియోగపరచుకునే అవకాశము కావలసినంత వుంది. ఐతే యీనాడు హైడ్రోజను ఎంతవరకు వుపయోగపెడుతున్నారు. ఒక example తీసుకుందాము. మూడు వేల యూనిట్సు వుంటాయనుకోండి. అందులో యీప్రపంచమునకంతా కూడను వుపయోగపడేది ఒక యూనిట్ మాత్రమే. ఇంకా 2999 యూనిట్లంతా వేస్టు ఐపోతున్నాది. దీనిని అంతా సద్వినియోగము చేసుకుంటే దేశము ఎంతగానో అభివృద్ధి గావించవచ్చు. దీనిని వుపయోగపెట్టుకునే విధానము చక్కగా విచారము చేయుటము లేదు. కారణమేమనగా వీరియందు విశాలహృదయము లేదు. స్వార్థము. అంతవరకే దీనిని వుపయోగపెడుతూ వస్తున్నారు. ఏది కనిపెడితే మన జీవితము వున్నత స్థితిలో పోతుంది, ఏది కనిపెడితే యేస్థానము మనము పొందవచ్చును. ఏ గౌరవమును మనము అందుకోవచ్చు. ఎంత పేరర మనము పొందవచ్చునని యీ ఆలోచన పోతోందిగాని దేశానికి యీ అభివృద్ధిగావించటం చేత ఎంత వుపయోగము వుతుంది. అనే విశాల భావము రావటంలేదు.

ఈ సైన్సుకు, ఆధ్యాత్మికమునకు చిన్న ఉదాహరణము తీసుకుందాము. Spirit of Love is Spirituality. Split of Love is Science. ఈ ప్రేమను త్రుంచివేస్తున్నాది సైన్సు. కానీ ఆధ్యాత్మికము ప్రేమను పెంచుతూ వుంటుంది. కనుక Spirit of Love యీసైన్సు అభివృద్ధిగావిస్తే ఎంతైనా ఆనందమును పొందవచ్చు. ఈ నాడు ప్రేమ తత్వమును మనము చక్కగా గుర్తించటంలేదు. అర్థం చేసుకోటంలేదు. జీవితమునకు అన్నీకూడను అవసరమే. హైడ్రోజను, ఆక్సిజను, నైట్రోజను, కార్బన్ ఏది యిందులో లేకపోయినప్పటికి మన జీవితము క్షీణించిపోతుంది. మనశరీరము లోపల ఎక్కడచూచినా చిన్నచిన్న భాగమునందు కూడను blood cells వున్నాయి. ఒక్కొక్క blood cell లోపల ఏ పవర్ వుంటున్నదో అన్ని blood cells లోపల అదే పవర్ వుంటున్నది. అంతేకాదు ఒక cell లోపల నీరూపము అంతావుంటున్నది. అదేరూపము అన్ని cells లోను వుంటున్నది. ఒక cell లోపల ఒక చెవి, ఒక cell లోపల ఒక ముక్కు, ఒక cell లోపల ఒక నోరు అని కాదు. ఒక cell లోపల నోరు, ముక్కు, కాళ్లు, చేతులు అన్నీ చేరినట్లుగా, అన్ని cells లో కూడా యీ అంగాలంతా వున్నాయి. ఇదే సృష్టి యొక్క రహస్యము. దీనిని ఎవరు కూడ సమంగా గమనించలేరు. కనిపెట్టలేకపోతున్నారు.

చిత్రంబులు త్రైలోక్యప[illegible]
విత్రంబులు భవలతాలవిత్రంబులు స
న్మిత్రంబులు మునిజనవన
చైత్రంబులు విష్ణుదేవు చారిత్రంబుల్.

113088905

భగవంతునియొక్క చిత్రములు, యీసృష్టియొక్క రహస్యము ఎవ్వరూ కూడా సరిగా గుర్తించటానికి వీలుకాదు. కేవలం తన యొక్క శక్తి సామర్థ్యము ఎంతవరకో అంతవరకు మాత్రమే వీరు ప్రయాణం చేయగలుగుతున్నారు. ఎన్నో పక్షిజాతులంతా వున్నాయి. కాని ఒక్కొక్క జాతి ఒక్కొక్క స్థాయి వరకు మాత్రం ఎగరగలుగుతుంది. ఏ పక్షికి కూడా పూర్తిగా ఆకాశాన్ని ఎగరటానికి శక్తి లేదు. అదే విధంగా మానవుని యొక్క కెపాసిటీని పురస్కరించుకొని కొంత స్థాయి వరకు పోతున్నాడు. అక్కడ నుండి క్రిందకు దిగుతున్నాడు. ఐతే యీ పరిపూర్ణమైన శక్తి ఎప్పుడు మనకు లభిస్తుంది? ఆత్మతత్వాన్ని అర్థం చేసుకుంటే అన్ని శక్తులు అందులో ఇమిడి వుంటాయి. ఇప్పుడు ప్రపంచములో ప్రతి మానవుని సమానంగా హింసించేది ఒకటి వుంది. అదే భయము. భయములేని మానవుడు లోకములో లేనే లేడు. ఏదో లేకపోతే చస్తాననే భయమైనా వుంటుంది. కనుక అన్ని జీవులు కూడా భయము అనే దానితో జీవిస్తున్నాయి. ఈ భయము ఎప్పుడు పోతుంది? అభయం లభ్యమైనప్పుడే భయము పోతుంది. అభయం ఎప్పుడు లభిస్తుంది? వైరాగ్యము చేత అభయం లభిస్తుంది. కనుక వైరాగ్యమనేది ఎప్పుడు లభ్యమవుతుంది? దైవ విశ్వాసము పెరిగినప్పుడే వైరాగ్యం లభిస్తుంది. దైవము వున్నాడనే విశ్వాసము చేతనే సర్వభయములు నివారణ అయిపోతాయి. ఇప్పుడా విశ్వాసము అంత దృఢముగా లేకపోవటం చేతనే మానవుని ఒక దయ్యంలా వెంటాడుతూ వస్తున్నది భయం. ఈ భయం ఎలాంటిది మానవునికి తెలుసునా? తన నీడవలె తను ఎక్కడికి పోయినా ఎలా వెంట వస్తుందో, యీ భయం అనేది అతనెక్కడికి వెళ్ళినా వెంటనే వుంటుంది. ఎవరికి భయము? దోషమున్నవానికే భయము. దోషము లేని వానికి భయమే వుండదు. ఏమిటా దోషము? దైవ విశ్వాసము లేకపోవటమే పెద్ద దోషము. ఆ విశ్వాసము లేకపోవటం చేతనే యీ భయములంతా మనను వెంటాడుతూ వస్తున్నవి. కనుక ప్రతిదానికి మనం విశాలం, విశాలం, విశాలం కావాలి. ఒకరినొకరు ఐకమత్యంగా, అన్యోన్యంగా అర్థం చేసుకొని జీవించటానికి తగిన కృషి చేయాలి.

మన శరీరము లోపల యీ సర్వశక్తులు కూడను అన్యోన్యముగా వుండటం చేతనే మన జీవితము సుఖవంతముగా మన అభీష్టమును నెరవేర్చుకోగలుగుతున్నాము. ఈ లోపల వీటికి ఒకదానికొకటి ఎలాంటి సంబంధము వుంటున్నది. అనేక పర్యాయములు మీకు చెప్పాను. కానీ యింకొక తూరి హెచ్చరిస్తున్నాను. కన్ను ఒక వృక్షము మీది పండును చూచింది. ఈ కన్ను చూచేటప్పటికి మనస్సు ఆ ఫలము కావాలని కోరుతుంది. కావాలని మనస్సు కోరేటప్పటికి కాళ్ళు చెట్టు దగ్గరకు నడుస్తూ వస్తున్నాయి. చెట్టు దగ్గరకి పోతూనే నడుము వంగింది. వంగేటప్పటికి చేయి ఒక రాయిని పట్టుకుంది. భుజము దానిని విసిరింది. పండు క్రింద పడింది. ఈ వేళ్ళు పండును ముట్టాయి. తీసుకుని నోటికి అందించింది. పండ్లు బాగా నమిలాయి. అంతేగాని తమకు యింకేమి హక్కులేదు. జఠరాగ్నికి పంపించాయి. ఆ జఠరాగ్ని ఏమి చేసింది. దానిని చక్కగా జీర్ణింప చేసుకొని ఆహారమును అన్ని అంగములకు పంపి

చేసింది. చెట్టుమీదనున్న పండు పొట్టలోకి పోయి చేరాలంటె ఏ అంగము చేసిన పని ప్రధానమైనది. అన్ని అంగములు చేసినపని ప్రధానమైన పనే. అన్ని అంగములు ఒకదానికొకటి cooperation లేకపోయి వుంటె ఏమాత్రము యీపండు లోపలికి పోయివుండెది కాదు. కనుక మనదేహము లోపల ఒక అంగమునకు మరొక అంగమునకు ఎంత cooperation వుంటున్నది చూడండి. కాని అట్టిప విత్రమైన cooperation యిప్పుడు operation చేస్తున్నాము. వేరు వేరు చేస్తున్నాము. ఈ ఏకమత్యము చేత ఎంత ఫలమునైనా మనము పొందగలము. కనుక యీ అంగములు చేరి ఆ ఫలమును పొట్టకు అందించటము చేత పొట్టకు ఎంత విశ్వాసము. ఇవన్నీ దీనిని అందించినాయి కనుక దానిని జ్యూస్ ను అన్ని అంగములకు అందించాలని విశాలమైన భావముతో అన్ని అంగములకు యీ రసమును అందిస్తూ వచ్చింది. యద్భావం తద్భవతి. మన feelings మంచిదిగా విశాలముగా వుంటున్నప్పుడు మన ఫలితము కూడను విశాలముగానే వుంటుంది. ఈ విధముగా ఒకరికొకరు చేరి వుండుటం చేత ఎంత ఫలితమునైనా మనము సాధించవచ్చు.

మన భారతదేశములో జనాభా యిప్పుడు యించుమించు 83 కోట్లు ఉంది. జపాన్ లోపల జనాభా చూస్తామంటె 13 కోట్లు మాత్రమే. ఆ దేశము చూస్తామంటె మన భారతదేశము యొక్క 20 మైళ్ల విలువ తీసుకుంటె జపాన్‌లో 1 మైలు. జనాభా చూస్తె చాలా తక్కువ. దేశము చూస్తె చాలా చిన్నది. మన జనాభా ఎక్కువ. దేశము పెద్దది. కాని ఐకమత్యము జపాన్ లో వున్నట్లు భారతదేశములో లేదు. కారణమేమనగా యిక్కడ వ్యాపార రంగములో మనము ప్రవేశిస్తాము. ఆనాడు ప్రభుత్వము అన్యోన్యముతో కలసిమెలసి పనిచేసేది. ఇప్పుడు కూడను జపాన్ గవర్నమెంటు పరిపూర్ణముగా నమ్ముతారు. ఆ business people కూడను గవర్నమెంటును బాగా నమ్ముతుంది. మన భారతదేశములో అవి రెండూ లేవు. గవర్నమెంటు బిజినెస్ చేసేవారిని నమ్మదు. బిజినెస్ చేసేవారు గవర్నమెంటును నమ్మరు. ఈ నమ్మకము చెదిరిపోవటం చేతనే వ్యాపారము చాలా కష్టముగా జరుగుచున్నది. కనుక ఒకరిపైన ఒకరికి విశ్వాసము అవసరము. అప్పుడే యీ వ్యాపారము చక్కగా అభివృద్ధిగాంచుతుంది. మనము విశ్వాసమును ఎక్కువ అభివృద్ధి చేసుకోవాలి. ఇంకొకటి. మన భారతదేశమునకు జపాన్ కు వున్న వ్యత్యాసము బిజినెస్ లో చూచుకోవాలి. భారతదేశములో ఏదైనా బిజినెస్ నష్టముతో జరుగుతూ, నష్టము పూర్తియుందనే టప్పటికి యికట్టదానిని మూసివేస్తారు. గవర్నమెంటు దానియొక్క విషయము గమనించదు. ఈ కంపెనీలోపల ఎక్కువ profit వచ్చిందంటె దానిపైన పడతారు వీరు. ఎంత వచ్చింది. ఎంత Income tax యింక వానిపైన పెల్చి పిప్పి చేస్తారు. యీ profit ఎక్కువగా వచ్చిన వారిని ప్రోత్సహించటము లేదు గవర్నమెంటు. ఈ లాస్ అయిన కంపెనీలు ఎందుకోసం లాస్ అయిందని విచారణ చేయటం లేదు. ఈ లాస్ అయిన కంపెనీలు develop చేసి తీసుకుంటుంది. దానికి ఏమి కారణాలని గుర్తించి ఏదైనా సహాయము చేసి వానికి అప్పు చెబుతో వాడు

113088907

ఎంతైనా అభివృద్ధి గావించగలడు. ఆర్థికముగా సహాయము చేసి. ఈ విషయములను జపాన్ లో చాలా జాగ్రత్తగా చూచుకుంటారు. ఎందుకోసం యింత loss అయింది. ఈ loss కు కారణము ఏమిటి? తప్పించటానికి తగిన కృషి చేస్తారు. ఆర్థికముగా సహాయముచేసి తిరిగి రన్ చేయటానికి తగిన ప్రోత్సాహ ప్రోత్సాహములను యిస్తారు. అవి మన భారతదేశములో లేవు. దీనికి తగినట్లుగా మనమేదైనా technology ని develop చేయాలనుకుంటే bankకు కావలము గవర్నమెంటులో చేరి వుంటాయి. ప్రతి చిన్న విషయమునకు గవర్నమెంటు పర్మిషన్ కావాలి. ఈ విధమైన system భారతదేశములో వ్యాపారమును క్షీణింప చేస్తున్నది. అక్కడ కంపెనీ మేనేజర్సు చేరి ఒక సొసైటీ పెట్టుకుంటారు. ఈ association ఏర్పరచుకొని తద్వారా ఆ ఫ్యాక్టరీలు, గవర్నమెంటు వరకు పోనక్కరలేదు, వారు వారే సమన్వయము చేసుకొని పోతుంటారు. ఈ వెలలు కూడను చాలా కంట్రోల్ లో పెడతారు. ఇక్కడ మన భారతదేశములో ఎట్లావుందంటే మన వ్యాపారము చాలా వరకు బ్లాకులో జరుగుతూ వుంటుంది. కారణమేమిటి? గవర్నమెంటు వీరిపైన ఎక్కువ యిదిగా వుండటం చేత వీరు మోసము చేయటానికి యింకా కర్కశమైన మోసమును అభివృద్ధి పరచుకుంటారు. ఒక వస్తువు మూడు వేల రూపాయలు వుంటుంది అనుకోండి. దానికి వెయ్యి రూపాయలు బ్లాక్ తీసుకొనేది రెండువేల రూపాయలు వైట్‌గా అన్నది. ముప్పైవేల రూపాయల విలువ అయితే పదివేల రూపాయలు బ్లాకు యిరవైవేల రూపాయలు వైట్. గవర్నమెంటుకు చేరేది యిది మాత్రమే. ఈ రకముగా యుక్తులు కుయుక్తుల చేతనే మన ఇండియా వ్యాపారము చాలా వరకు కుంటుపడి పోతున్నది. కనుక వ్యాపారములో సత్యమార్గమును అనుసరించాలి.

సోక్రటీసు వుండేవాడు. ఆయన పరిప్రశ్న అనేదానిని ఫాలో చేసేవాడు. పరిప్రశ్న అనగా question వేయటము, answers అందించటము, question వేయటము answers చెప్పటం. ఈ విధముగా వుండటం చేత యువకులైన వారికి చాలా వుత్సాహము పెరుగుతూ వచ్చింది. పరిపాలకుడు ఎలాంటి వాడుగా వుండాలి? ఎలాంటి సద్గుణములు కలిగి వుండాలి? ఎలాంటి సదాచారములతో ప్రవర్తించాలి? ఎట్టి నీతి నిజాయితీలతో బ్రతకాలి? ఆ రాజుకు భగవంతుని పైన ఎట్టి భక్తి వుంటుండాలి? ఈ రకమైన వాటినంతా ఎక్కువ విచారణ చేసేవాడు. భగవద్విశ్వాసము లేనివాడు రాజుగా ఏలటానికి అవకాశము లేదన్నాడు. పాపభీతి దైవప్రీతి లేకపోతే వాడు అధికారే కాదు. ఈ రకమైన పరిప్రశ్నలో పల ఎక్కువ ప్రచారము చేస్తూ రావటం చేత యువకులందరు అతని దగ్గరకే వచ్చి చేరిపోయారు. రాజుకు చాలా కోపం వచ్చింది. దేశం సంరక్షణకై youth మిలిటరీలో చేరాలి కాని చేరకుండా ఈ సోక్రటీస్ తో చేరిపోతున్నారని, సోక్రటీస్‌ను చంపాలని ప్లాన్ వేశారు. మంచికి ఎప్పుడు యిలాంటివే సంభవిస్తా వుంటాయి. రాజు ఆజ్ఞ రాజాజ్ఞయే. దానిని యింకెవ్వరు మార్చటానికి వీలుకాదు. అందువలన సోక్రటీస్ చూసుకున్నాడు. కేవలము దురదృష్టవశాత్తు యిలాంటి రాజు తయారయ్యాడు. ఇలాంటి దుష్టుడైన రాజు చేతిలో

నేను చచ్చేదానికంటె నా ప్రియమైన భక్తుల చేతిలో చావటం మేలనుకున్నాడు. మూలకారణం యేమంటె రాజు సరైనవాడుగా వుంటుండాలి. మాస్టర్ సరియైనవాడుగా వుంటుండాలి. గవర్నమెంటు సరియైనదిగా వుంటుండాలి. ఇవన్నీ సత్యమార్గములో ప్రవేశించాలి. అప్పుడే దేశము బాగుపడుతుందని ఎక్కువ చాటుతూ వచ్చాడు. సొక్రటీస్ మొదటి శిష్యుడు ప్లాటో. ఈ ప్లాటో చాలా ఉత్తముడు. సొక్రటీస్ పవిత్రమైన భావములు ప్రపంచమునకు ఎక్కువగా చాటాలని ఆశించాడు. లోకమునకు మూడే మూడు చాలా అవసరమన్నాడు. ఒకటి truth, రెండవది beauty, beauty అంటే దేహసంబంధమైనది కాదు. నిస్వార్థమే బ్యూటీ. నిస్వార్థముగా పనిచేసేవాడు చాలా అందముగా వుంటాడు. ఇంక మూడవది పవిత్రము. దీనినే నిశ్చయము, నిర్మలము, నిస్వార్థము అని వీటిని translate చేశాడు.

తదుపరి plato శిష్యుడు యింకొకడు తయారౌతూ వచ్చాడు. అరిస్టాటిల్. ఈ అరిస్టాటిల్ కు భారతీయ కల్చరుకు చాలావరకు సంబంధము వుండేటువంటిది. ఉపనిషత్తుల వాక్యములను తీసుకొని ప్లాటో యీ నిశ్చయము, నిర్మలము, నిస్వార్థము అనేవాటిని సత్యం శివం సుందరం అని మార్చివేశాడు. ప్రపంచములో సత్యం శివం సుందరం అత్యవసరము. ఇదే సత్యసాయి జీవిత చరిత్ర సత్యం శివం సుందరం. అనగా సత్యము పలకాలి. శివం అనగా మంగళము. ఏది మంగళము. స్వార్థరహితమే మంగళము. స్వార్థము వుంటే అమంగళమైపోతుంది. ఇంక సుందరమ్. అభిమాన మమకారములు లేనప్పుడు సుందరముగా వుంటాడు. మనస్సు వానిని దూరము చేయటమే సుందరము. ఈ విధముగా అన్నింటియందు అరిస్టాటిల్ అభివృద్ధిగావించుతూ వచ్చాడు. ఈ రకముగా దేశము అభివృద్ధిగాంచినప్పుడే ప్రజలు కూడను దాని యొక్క ఆనందమును అందుకోగలరు అని నిర్ణయము చేసుకుంటూ వచ్చారు. ఇవన్నీ కూడను భారతదేశము యొక్క సంస్కృతిని వారు అనుసరిస్తూ వచ్చారు. భారతీయ కల్చరు అంటే ఏమిటి? ఈ కల్చర్ అనేదానిని మొట్టమొదట పిల్లలందరు అర్థము చేసుకోవాలి. వ్యవసాయము చేసేవారిని పంటలు పండించేవారిని అగ్రికల్చరిస్ట్ అంటారు యింగ్లీషులో. భూమిని దున్ని దుక్కి చేసి మానవునకు అవసరమైన పంటలు పండించటమే అగ్రికల్చర్ అన్నారు. హృదయ క్షేత్రమును కల్చర్ చేయుటమే యీ భారతీయ కల్చర్. హృదయక్షేత్రము లోపల పంటలు పండించేవాడు. ఈ హృదయక్షేత్రము లోపల ఎలాంటి పంటలు పండించాలి ప్రేమ అనే పంటను పండించాలి. దయ అనే పంటను పండించాలి. త్యాగము అనే పంటను పండించాలి. ఈ గుణములు కలిగినదే భారతీయ కల్చర్ అని చెబుతూ వచ్చారు. కనుక మనము యీ హృదయములో పంటలు పండించే సేద్యగాళ్లము. ఇదే మన భారతీయ కల్చర్. మంచి నడత, మంచి భావము, మంచి తలంపు, మంచి వాక్కు, మంచి పని ఇవన్నీ భారతీయ కల్చర్ యొక్క ప్రతిబింబములు. కల్చర్ అంటే పంట పండించాలి.

113088909

మన హృదయము అనే భూమిని సాగుచెయ్యాలి. నీ హృదయము అనే భూమిలోపల సద్గుణాములనే పంటలు పండించాలి. యిలాంటి కల్చర్ కలిగి వుండుటయే మానవత్వము. ఇలాంటి కల్చరును మనము అభివృద్ధి చేసుకుంటూ వస్తే ఏ వ్యాపారములోనైనా, ఎక్కడకు వెళ్లినప్పటికి మనయొక్క feeling ఒక్కటిగానే వుంటుంది. నీవు సమాజములో వుండినప్పటికి నీలో సమాజము వుండదు.

దీనికి ఒక చిన్న ఉదాహరణము. ఆకాశము నుండి అన్ని భూతములు పుట్టాయి. ఆకాశము అతిసూక్ష్మమైనది. కాని అన్నింటికంటె భారమైనది భూమి. అతి సూక్ష్మమైనది ఆకాశము. అతి ఘనమైనది భూమి. అయితే యీ భూమిలో ఆకాశము వుందిగాని ఆకాశము భూమిలో లేదు. sky అనగా sound. శబ్దము తప్ప అక్కడ అన్యము ఏమీ లేదు. భూమిలోపల శబ్ద రూప స్పర్శ రస గంధములు ఐదు వుంటున్నాయి. కనుక యీ ఐదు భూతములు భూమిలో వున్నాయిగాని ఆకాశములో లేవు. అట్టి పరిశుద్ధమైన, విశాలమైన, అనంతమైన, తేలికైన ఆకాశము ఆత్మనుండి లభించినది. కనుకనే ఆత్మతత్వము మరింత విశాలమైనది. ఆత్మ గుణాతీతము అన్నారు. మీ పిల్లలకు చాలామందికి అనుమానము రావచ్చును. ఆత్మగుణాతీతము అంటే ఎట్లా అని యిదే స్వామికే చెబుతున్నారు పదములలో వీనిని యేవిధముగా విచారించి యోచన చేయవచ్చు. భూమి ఒక example తీసుకుందాము. ఈ భూమిలో శబ్ద స్పర్శ రూప రస గంధములు ఐదు గుణములుంటున్నాయి. ఐదు గుణములు చేరటంచేత భారమైపోయింది. క్రింద పడి వుంటున్నది. చాలా బరువుగా వుంటున్నది. క్రమక్రమేణా మనము water దగ్గరకు వెళదాం. ఈ water శబ్ద స్పర్శ రూప రసములు మాత్రమే కలిగివుంది. గంధము లేదు. ఒక గుణము మైనస్ అయిపోయింది. ఆ water లో ఏ smell చేరుస్తే ఆ smell వస్తుందిగాని సహజముగా దానికి smell లేదు. ఒక గుణము తగ్గింది కనుక water ఒక చోటు నుండి మరొక చోటుకి పారటానికి ప్రయత్నిస్తుంది. ఎత్తునుండి పల్లమునకు ప్రవహిస్తుంది. మూడవది అగ్ని. అందులో శబ్ద స్పర్శ రూపం మూడు మాత్రమే వున్నాయి కాని రసము, గంధము లేదు. రెండు గుణములు మైనస్ అయిపోయినాయి. రెండు గుణములు తగ్గటంచేత అగ్ని మరింత పైకి లేవటానికి ప్రారంభమైంది. light అయింది. గాలి. గాలిలోపల శబ్ద స్పర్శములు రెండే వుంటున్నవి. రూపము లేదు. రసము లేదు, గంధము లేదు. కనుక సర్వత్ర ప్రవహించి వుంటున్నది గాలి. ఆకాశము దగ్గరకు పోయేటప్పటికి అక్కడ శబ్దము ఒక్కటే వుంటున్నది. రూప రస స్పర్శ గందములు లేవు. నాలుగు గుణములు తగ్గేటప్పటికి ఆకాశము విశాలముగా తేలికగా వుంటున్నది. దానికంటె అతీతమైనది కనుక ఆత్మ అందులో శబ్దము కూడ లేదు. ఏ గుణము లేని దైవము ఎంత విశాలముగా వుండవచ్చు. సర్వత్ర వుంటున్నది. ఎక్కడ చూచినా వుంటున్నది. కనుక ఆత్మలో పలయేది లేదు. ఆత్మ అన్నింటియందు వున్నది. ఎట్లా? మీరు మట్టిగుంత త్రవ్వి

చూడండి. మట్టిలో ఎక్కడా కుండలు లేవు. మట్టి మట్టిగానే వుంటుంది. ఆ మట్టితోని కుండలు చేశాడు పాటర్. పాట్ లో మట్టి వుందిగాని మట్టిలో పాట్ లేదు. పాట్ కల్పన. గుణములు కల్పన. కల్పనమైన గుణములు యందు భగవంతుడు వున్నాడుగాని భగవంతుని యందు గుణములు లేవు. ఇది Spiritual.

ఈ స్పైరిటువల్ లోకము లోపల అనేక రకములైన ఫిలాసఫీలు పుట్టుకు వచ్చారు. social philosophy. economical phylosopy. political philosophy. spiritual philosophy అని ఒకటి వుంటున్నాది. phylosophy అంటే ఏమిటి అర్థము. ఈ పదము రోమన్ నుండి వచ్చింది. phil అనగా ప్రేమ. sophia ఒక దివ్యత్వమైనది, దివ్యత్వమును పొందినది. రెండింటి ఏకత్వము చేరి ప్రేమ దివ్యత్వమైనదిగా వుంటుండాది. దివ్యమైన ప్రేమ. ఇదే ఫిలాసఫీ. జ్ఞానము అనగా wisdom అంటారు. wisdom Love అదే ఫిలాసఫీ. wisdom అనేదానినే sophus అన్నారు. sophia అనే పదము రోమన్ భాష phil sophus అనే పదములు. ఇప్పుడు బ్రిటిష్ వారు philosophy అన్నారు. knowledg కి జ్ఞానమునకు చాలా వ్యత్యాసము వుంది. knowledge కేవలము కొంత లిమిట్ లో వుండేటువంటిది. knowledge worldly knowledge, Bookish knowledge, superficial knowledge కానీ అది పవిత్రమైన, దివ్యమైన జ్ఞానము. దీనితో compare చేయటానికి వీలు లేదు. దీనినే స్వశక్తి అన్నారు. అనగా హృదయము నుండి ఆవిర్భవించేది. knowledge గ్రంథములనుండి, బోధలనుండి, ఇతరుల నుండి తలలో చేర్చుకునేది. దీనినే అప్పుడప్పుడు చెప్తాను.

ఏమి లేని బుఱ్ఱ లోన
ఏమైనను చేర్చవచ్చు
ఏమేమో నిండియున్న
తలబుఱ్ఱది ఖాళీయగునా?
తలబుఱ్ఱది ఖాళీ గాక
ఇల సుకృతంబు నింపనగునా?

ఈనాటి మానవుని యొక్క తల కించిత్తు ఒక చీమ పోవటానికి కూడా స్థలము లేదు. అంత నిండా నిండుకొని వుంటున్నాది. ఇండియాలో కూర్చుంటాడు. తెల్లవారి లేస్తూనే పేపరు చదివి అమెరికా యిట్లా జపాను యిట్లా, జర్మనీ యిట్లా ఇటలీ యిట్లా అని న్యూసులు తెచ్చి తలలో చేర్చుకుంటాడు. ఈ అనవసరమైన న్యూస్ తలలో చేర్చుకోటం వలన తల ఒక న్యూసెన్సుగా మారిపోతున్నాది. అవసరమైన దానిని అక్కడ చేర్చుకోటం లేదు. wisdom అనేది హృదయమునుండి వచ్చేది.

తల కేవలము responsibility మాత్రమే. హృదయము right. ఈ Right పైన ఎంతవరకునైనా చేయవచ్చును. ఆ Right స్వభావము. స్వశక్తి. ఆ స్వభా

||30889||

వము మనము అభివృద్ధి పరుచుకుంటే ఏ దేశము పోయినా పర దేశీ కాల పరిస్థితి ప్రభావమునకు ఏమాత్రము గురికాడు. రెండింటికి comparison ఏమంటే Head పోలరాయిడ్ పిక్చర్. Heart negative. నెగిటివ్ వుంటే మనము ఎన్నికాపీలైనా తీసుకోవచ్చు. ఈ పోలరాయిడ్ లో ఒక పిక్చరు మాత్రమే వస్తుంది. ఇది యింత narrow యిది యింత broad. కనుకనే మానవుడు కేవలము హృదయమునకు సంబంధించిన వాడేగాని తలకు సంబంధించిన వాడు కాదు. హృదయమునుండి తలకు పోయి చేరాలి. అదే కర్మ. దేహము తో చేసేది. హృదయము లో చేసేది విచారణ. ఇది యిలాంటి విచారణ. discrimination knowledge. ఇంక ఆత్మ సాక్షీభూతము. ఇది ఎప్పుడు కూడను వుంటుంది. ఏ ఒక్కదానికి యేమాత్రము లొంగదు.

ఆత్మ అంటే ఒక్కసారి విచారణ చేసుకుంటే కన్ను చూస్తున్నది. చూచేది కాదు కన్ను. ఆత్మద్వారా చూస్తున్నాది. లేకపోతే చచ్చిన వానికి కూడా కన్నులున్నాయి వాడు చూస్తాడా? అక్కడ చెవులుంటున్నాయి వింటున్నాడు. కాబట్టి యీ ఆత్మ వుండినప్పుడే చెవుల ద్వారా విన గలుగుతున్నారు, కన్ను ద్వారా చూడ గలుగుతున్నాడు. నోటి ద్వారా మాట్లాడ గలుగుతున్నాడు. చూడటానికి శక్తినిచ్చేది ఆత్మ. వినటానికి శక్తినిచ్చేది ఆత్మ. అదంతా supply చేస్తుంటాది. తాను సాక్షీభూతముగా వుంటుంది. ఒక చిన్న ఉదాహరణము. నేను యిక్కడ మాట్లాడుతున్నాను. కాని అక్కడ కొన్ని స్పీకర్సు అంతా వున్నాయి. కరెంటు అక్కడకు రాలేదు. కరెంటు మాటలను అందించింది. కరెంటు ఎక్కడ చూసినా వుంటుందాది. ఇక్కడనుండి అక్కడకు నన్నే నీవు మార్చుకుంటున్నావు. వైర్ల ద్వారా తీసుకు పోతున్నావు. చూడండి యిదంతా వైరు వేశారు. ఇక్కడ మాత్రమే లైటు వుంది అక్కడ లైటు వుంది మధ్యలో లైటు లేదు. లైటు లేదు కాబట్టి కరెంటు లేదా వుంది. అక్కడా వుంది. అక్కడ కట్ చేసి బల్బు పెడితే వెలుగుతుంది. అదే విధముగా సర్వత్ర వుంటున్నాది ఆత్మ. అక్కడ మన మనస్సును connection చెయ్యాలి. అప్పుడు ప్రకాశిస్తుంది. ఇంకొక example తీసుకుందాము. వైరు వేస్తున్నారు. వైరులోపల కరెంటు వుంది. వైరు లోపల యింకొక వైరు వుంది. లోపల కాపర్ వైరు వుంది. బయట వున్నవైరు ప్లాస్టిక్ వైరు. ఆ కరెంటు యీ ప్లాస్టిక్ దానిపైన ఇతర దానిపైనా వస్తున్నది రాదు. కాపర్ వైరు ద్వారా ప్రసరిస్తున్నది. కాబట్టి మన దేహము ఒక వైరు. కాపర్ వైరు లోపల will power అనే కరెంటు వస్తున్నది. బయట వున్న ఇతర వైర్ కి ఇతర వైరుకి connection యిస్తే లైటు రాదు. కాపర్ వైరుకి కాపర్ వైర్ కి connection యిస్తే లైటు వస్తుంది. కాబట్టి మైండ్, మైండ్ రెండూ కలసినప్పుడే అక్కడ కరెంటు చేరుతుంది. కేవలము పైవైరులు కలిస్తే మీరు ఒకరిదగ్గర ఒకరు కూర్చున్నారు ప్రయోజనము ఏమిటి? మైండ్ మైండ్ కలసినప్పుడు ఎంత దూరములో వున్నా ఒకటిగానే వుంటుంది. ఇలాంటి మైండ్ కు యింత శక్తి వున్నప్పుడు దానిని chemical

and bilogical matter combination అని చెప్పటానికి వీలు లేదు. ఇంత శక్తి వుండిన మైండ్ ఎంతదివ్యత్వముతో కూడినది. కనుక మైండ్ అనేది సైన్సుతో పోల్చకూడదు. దానిని సైన్సుతో పోల్చుకోండి. ఈ మైండ్ ఒక బిజినెస్ సెంటరు. సర్వవిధములైన సంబంధములు మైండ్ ద్వారానే వస్తుంటాయి. మనస్సును స్వాధీనముగా పెట్టుకున్న వారు ఎటువంటి బిజినెస్ లోనైనా విజయమును సాధిస్తారు. ఆ మైండ్ లోపల దైవ విశ్వాసమును పెంచుకోవాలి. ఆ విశ్వాసము వుండిన నీ వ్యాపారములో సర్వవిధముల విజయమును సాధిస్తావు.

విద్యార్థులారా! మీరు ఈ మేనేజ్మెంటు అనే దాంట్లో ఎన్నో అవసరమైనవి చదువుతున్నారు. ఇదంతా కేవలము ఒకవిధమైన technical దానిలో పోతున్నారు గాని హృదయ సంబంధమైన లోతుకు మీరు దిగటం లేదు. ఈనాడు ప్రపంచము కూడను ఈ technical level లో వారు పరిశోధనలు ఆశిస్తున్నారే గాని ఆధ్యాత్మిక level లో వారు ఏమీ ఆశించరు. కాని ఈ వ్యాపారములో మీరు వుండినా వుండకపోయినా మీ హృదయమనేది ఈ spiritualకి మీరు వేదికగా మార్చుకోండి. హృదయము లోపల దివ్యమైన విశ్వాసమును మీరు పెంచుకుంటే ఎక్కడకు పోయినప్పటికీ, ఏ వ్యాపారములో మీరు చేరినప్పటికిని ఆ దివ్యమైన భావములతో success పొందుతారు. ఉద్యోగము చిక్కుతుందో చిక్కదో అని భయపడనక్కరలేదు. జీతము ఇస్తారో ఇవ్వరో అని భయపడనక్కరలేదు. పర్మనెంటా, టెంపరరీనా అని భయపడనక్కరలేదు. ఈ భయమునకు మూలకారణము దైవ విశ్వాసము లేకపోవటమే. దైవ విశ్వాసముతో మీరు ఏ బిజినెస్ లోనైనా ప్రవేశించండి. ఐతే ప్రారంభములో కొంత కష్టము నష్టము జరుగుతుంది. నష్టము కష్టము కలగకుండా సుఖము సంతోషము పొందలేము. సుఖమునుండి మనకు సుఖము రాదు. కష్టమునుండి సుఖము వస్తుంది. 24 గంటలు air conditionలో కూర్చుంటే air condition విలువ మనకు తెలియదు. రెండు గంటలు ఎండలో తిరిగి ఒక్కసారి air conditionలో వుంటే ఎంతో హాయిగా వుంటుంది. అప్పుడు దాని విలువ మనకు తెలుస్తుంది. కనుక కష్టములు అనుభవించిన తరువాత మేనేజిమెంటు సరిగా చేయగలము. కష్టాలు వుంటేనే manage చేయటానికి వీలవుతుంది. కష్టాలు లేకపోతే దేనిని manage చేయలేరు. ఈ manage అనే పదమునకు correct అర్థము కూడ అదే. సుఖము దుఃఖము, కష్టము నష్టము, లాభము నష్టము manage చెయ్యాలి. దీనివలనే ఈ manage అనే పదము వచ్చింది. adjustment చేసుకోవాలి. understand చేసుకోవాలి. ఇదంతా నా మంచికోసమే ఏది జరిగినా మంచికోసమే. ఆ మంచితనము ఎంతో సహాయము చేస్తుంది.

Sir C.V. Raman వుండేవాడు. సైంటిస్టు. I.I.T directorగా వుండేవారు. అతను చాలా strict. ఆయన చాలా బాగా వుండేవారు. నేను భగవంతం

యింటిలో వుండేవాడిని. ఆయన తరువాత director అయ్యారు. నేను ఒకనెల అక్కడ
వుండినాను. ఇక్కడ పిల్లల నందరిని వుద్యోగాల కోసమని పిలిచారు. పాపం ఒక్కొక్క పిల్ల
వానికి చెమటలు కారి పోతున్నాయి. వణుకుతున్నారు. ఎందుకంటె పెద్దపెద్ద వారంతా వున్నా
రు అక్కడ. సింహాల మాదిరి వుంటున్నారు. వీరు మేక పిల్ల మాదిరి పోతే ఎక్కడ మింగ
స్తారోనని భయము. వరండాలో కూర్చున్నాను. చూస్తున్నాను అందరు లైనుగా పోవటం. భయ
పడుతున్నారే పాపం. ఉద్యోగం కావాలని ఆశ. యింటర్వ్యూ లో భయం. ఇంత భయపడితేనే
గాని వుద్యోగం చిక్కటం లేదు. కొంత మంది చిక్క ముఖం వేసుకు పోతున్నారు. blood
లేదు ముఖము లోపల. అంతా నిరాశ నిస్పృహల లో వెళ్ళిపోతున్నారు. ఒక poor boy
వున్నాడు. కష్టపడి M.Sc పాస్ చేశాడు. వాని dress చూస్తే పాపం యిదిగా వుంటున్నాది.
వాడు పోయాడు. పోయేముందుగానే నేను చెప్పాను. బాగా చేయి ధైర్యంగా పొమ్మని చె
ప్పాను. వెళ్ళాడు. అక్కడికి పోయేటప్పటికి అంతా అదురు పుట్టింది పాపం. అందరిని
చూచాడు. సైంటిస్టు ముఖాల లోపల రక్తము వుండదు. ఎందుకంటె దివ్యత్వమనే ఆధ్యా
త్మిక రసము అక్కడ వుండదు. అంతా మెటీరియల్ లైఫ్ అయి పోతుంటుంది పాపం.
Dark lab లో కూర్చుంటారు. వాళ్ళకు అదే ప్రపంచము. మరి యే ప్రపంచము వారికి
తెలియదు. పరిశోధనలు చేస్తారు గాని పరిశీలన చెయ్యరు. వారందరిని చూచేటప్పటికి
భయపడి పోయాడు పాపం. వారికి ప్రేమ దయ తక్కువ. Cruel mind ఎక్కువ. మన
ప్రొఫెసర్లు కాదు. General గా చెబుతున్నాను. త్యాగాలు చేసుకొని మనదగ్గరకు వచ్చిన
వాళ్ళు. ఆ భక్తి విశ్వాసము వుంది పాపం. Sir C V Raman చెప్పాడు no no welcome
go అన్నాడు. సరే వాడు భయపడుతూ వచ్చేశాడు. క్రింద ఒక clerk వున్నాడు. వాడు
యీ వచ్చే పోయే చార్జీలు యిస్తాడు యింటర్వ్యూ వచ్చిన వారికి. లాడ్జింగు బోర్డింగు ఏమీ
లేదు. పాపం తీసుకున్నాడు ఆ నోటు. వెళ్ళాడు. కొంచెం దూరం పోయి చూచుకున్నాడు.
చాలా తక్కువ. అందు లోపల రెండు రూపాయలు ఎక్కువ వచ్చింది. నాకు తెలుసు. ఆ పిల్ల
వానిని అక్కడే వుండమన్నాను. నీకు ఎంత ఖర్చైంది అన్నాను. ఎనిమిది రూపాయలైంది
అన్నాడు. నీకు ఎంత యిచ్చారన్నాను. పది రూపాయలు యిచ్చారన్నాడు. రెండు రూపాయ
లు extra వచ్చింది అది వాళ్ళకు యిచ్చేసేయి అన్నాను. అవునవును చాలా మంచిది
నేను తప్పక యిస్తానని ఒక స్తంభము ప్రక్కన నిల్చొని వున్నాడు. ఇంటర్వ్యూలంతా అయిం
ది. టీకో, కాఫీకో క్రిందకు దిగినారు. C.V. Raman ముందుగా వచ్చాడు. టర్బన్ కట్టి
మంచిగా వుండే వాడు. Interviews లో మాట్లాడి తల అంతా భారమైంది అతనికి. దిగు
తూనే యీ పిల్లవానిని చూచాడు. Why are you staying here. get out అన్నా
డు. సార్ నాకు రెండు రూపాయలు extra యిచ్చారు చార్జీకి అన్నాడు. తక్షణమే అతని
మనసు మారింది. వీపు పైన కొట్టాడు. ఎక్కడనుండి వచ్చావు. change ఎంతైంది అన్నా
డు. గుంటూరు నుండి వచ్చాను. పోవటానికి నాలుగు రూపాయలు రావటానికి నాలుగు రూపా

యలు. ఎనిమిది రూపాయలైందినాకు. పదిరూపాయలు యిచ్చారు అన్నాడు. ఈ సత్యమును అతడు గుర్తించి రేపు సర్వీసు యిస్తాను వచ్చేయ మన్నాడు.

సత్యమునకు మొదట్లో trouble వుంటుంది. follow చేస్తె అదే వెతుక్కొని వస్తుంది విజయము. కనుక మేనేజ్‌మెంటు పోయి విద్యార్థులు సత్యమార్గములో ఆ సత్యము తోడను దైవ విశ్వాసముతో ప్రవేశిస్తే ఎన్ని troubles వున్నాగాని, ఏ లేబరర్సు అంతా వచ్చి కొట్టినా ఆ దెబ్బలు నీకు తగలవు. అంత గ్యారంటీలో మీరు పోవాలి. ఆ దైవ విశ్వాసము వుండినప్పుడే మీరు దీనినంతా తోడను ఎదుర్కొని సాధించటానికి వీలవుతుంది. ఆ దైవవిశ్వాసమే లేకపోతే రేపటి దినము స్ట్రైక్ అంటే వాడు లాక్ పెట్టి వెళ్ళిపోతాడు. అంత బెదురుపాటుగా వుండకూడదు. నాలో ఎట్టిదోషము లేదు. కాబట్టి నేను ఆఫీసుకు పోతాను. కొట్టినా దెబ్బలు తింటాను. నాలో దోషము లేనప్పుడు నేను వెడతాను ఆఫీసుకు. తప్పు చేసిన వానిలో నేను ఎందుకు వుండాలి. వారు తప్పుచేసి strike చేస్తున్నారు. నేను తప్పుచేయలేదు. ఈ విధంగా వుంటే నీ విలువ అధికమైపోతుంది.

మీకు అవసరమైనవి తీసుకోండి. అన్నీ సూర్యశక్తినుండి వస్తుంది. ఆ సూర్యరశ్మి నేత్రములలో వుంటున్నది. ఈ విధముగా మనకు దేహానికి భాగ్యమైన దానికి మనము compare చేసుకుంటూ రావాలి. సూర్యునిలో వుండే పవర్ యింత అంత అని ఎవరు నిర్ణయించలేరు. దీనిని క్రమక్రమేణా జపనీస్ కనిపెడుతూ వచ్చారు. క్రోడీకరించుకొని అనేక వస్త్రములు సృష్టిస్తున్నారు.